

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# ప్రతి విద్యార్థి ఆరోగ్య వివరాలను నమోదు చేయాలి

◆ సంవత్సరంలో మూడుసార్లు వైద్య పరీక్షలు చేయాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్,ఆగస్టు2 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 0-18 సంవత్సరాల మధ్య ఉన్న 2, 66,381 మంది బాల,బాలికలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు వైద్యాధికారులు తమ పరిధిలోని అంగన్‌వాడిలు,పాఠశాలల రెసిడెన్షియల్ స్కూళ్లు,కళాశాలలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నమోదు చేసి ప్రతి సంవత్సరంలో మూడుసార్లు వైద్య పరీక్షలు నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆర్‌బిఎస్‌కె అధికారులను ఆదే శించారు. మంగళ వారం కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) పనితీరు 2022-23లో చేపట్టవలసిన ప్రణాళికపై సంబంధిత డాక్టర్లతో కలెక్టర్ ఉదయ్‌కుమార్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ డాక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పాఠశాలలను సందర్శిస్తూ ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి, ఆరోగ్య స్థితిగతులు సమగ్ర వివరాలతో నమోదు చేయాలన్నా రు. ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా అంకిత భావంతో పని చేయాలన్నారు. పర్యటనకే పరిమితం కారా దని పనితీరు సంతృప్తినివ్వాలన్నారు.అంగన్‌వాడిలలోని విద్యార్థి ఎత్తు, బరువు, ఎనిమియా వంటివే కాక చర్మం, దంతాలతో పరీక్షిస్తూ అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తూ విద్యార్థి కీషీ ట్‌లో నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించే ప్రతి అధికారి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారని, నిర్లక్ష్యం తగదన్నారు. ప్రతి స్కూల్,అంగన్ వాడి కేంద్రాన్ని తప్పక సందర్శించి పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. మండలంలోని భవిత కేంద్రాల ఐఆర్పీలతో సమన్వయం చేసు కుని, వైకల్యాలు కలిగిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వారికి కావాల్సిన ఫిజియో థెరపి కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వర్తించాలన్నారు. బృందాల పర్యవేక్షణ రొటీన్ వర్క్‌గా ఉండ రాదని, ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తానుకూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆకస్మికంగా పాఠశాలలను సందర్శిస్తానని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటానన్నారు.వైద్య బృందాలు,డాక్టర్లు పాఠశాలలను సందర్శి స్తూ ప్రతి విద్యార్థిని పరీక్షించి ఆరోగ్య వివరాలను ప్రతి వారం నివేదిక రూపంలో ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మండల, జిల్లావిద్యా, వైద్యాధికారు లకు అందజేయాలన్నారు.ఆయా పాఠ శాలల్లో ప్రతినెలా విద్యార్థుల్లో ఆరోగ్యలోపాలు,ఎత్తు, బరువు, వినికిడి వంటి వాటిని పరిశీలించి ప్రథమ చికిత్సలు చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాలకు సమీ పంలో ఉన్న ఆసుపత్రి వైద్యులు ఒకరోజు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిం చాలన్నారు. ఆయా ఆరోగ్య సమస్యల వివరాలను విద్యార్థుల ఆరోగ్య లోపాలను గుర్తించి అవస రమైన మందులుఅందజేయాలన్నారు.అనారోగ్యంతో చదువులో వెనుకబడిన విద్యార్థులను గురితంచి



మాట్లాడుతున్న కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

వారి తల్లిదండ్రులకు తగుసూచనలిచ్చి, విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండేలా చేయాలన్నారు. దృష్టి లోపం ఉన్న వారికి కళ్లద్దాలు, వినికిడి లోపం ఉన్న వారికి వినికిడి యంత్రాల అందజేతకు రాష్ట్ర వైద్య అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంగవైకల్యం ఉంటే పరికరాలు అందజేయడం, ప్రభుత్వ పరంగా పథకాలు అందేలా చేయడం వంటి చర్యలు చేపట్టాల న్నారు. పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధుల నియంత్రణ, వ్యాధి నిరోధక శక్తి, పోషకాహారం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరచడానికి వైద్య సిబ్బంది తగిన సూచనలు అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఏడాదికి మూడుసార్లు తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పని చేస్తున్న 10 బృందాల సభ్యులు నిర్వర్తించిన వైద్య పరీక్షల వివరాలపై ప్రతినెల మొదటి శుక్రవారం సమీక్ష నిర్వహిస్తానన్నారు. జిల్లాలో 0-3 సంవత్సరాల వయస్సు కలిగిన49,703 మంది అబ్బాయిలు, 47,261 మంది బాలి కలు,3-6 సంవత్సరాల వయసు కలిగిన 31,013 మంది అబ్బాయిలు,30,742 మంది బాలికలు, 6-18 సంవత్సరాలు వయసు కలిగిన 51,106 మంది అబ్బాయిలు, 56556 మంది అమ్మాయిలు మొత్తం 0-18 సంవత్సరాల వయసు కలిగిన 1,31,822 మంది అబ్బాయిలు, 1,34,559 మంది అమ్మాయిలు మొత్తం 2,66,381 మంది బాల, బాలికలు ఉన్నారని, రానున్న రోజుల్లో వారందరి ఆరోగ్య సంరక్షణే బాధ్యతగా పని చేయాలన్నారు.ఈ సమీక్షాసమావేశంలో ఇంఛార్జి జిల్లా వైద్యాధికారి డా. భరత్‌కుమార్‌రెడ్డి, ఆర్బీఎస్‌కె జిల్లా ప్రోగ్రాం అధికారి డా. రవినాయక్, జిల్లా హెల్త్ కో ఆర్డినేటర్ రేణయ్య,ఆర్బీఎస్కే జిల్లా కో ఆర్డినేటర్ విజయ్, ఆర్‌బిఎస్‌కె డాక్టర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను అరికడదాం!

-విద్యార్థులు ఇతర వ్యక్తుల ప్రలోభాలకు గురి కాకూడదు

- ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న వారి వలలో పడకూడదు: నాగర్‌కర్నూల్ అడిషనల్ ఎస్పీ రామేశ్వర్

**నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మానవ అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లని నాగర్‌కర్నూల్ అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కిషన్ మిని ఫంక్షన్ హాల్‌లో శ్రామిక వికాస కేంద్రం, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ పాల్గొని మాట్లా డుతూ అక్రమ రవాణా అంటే తమ ప్రమేయం లేకుండా ఒక వ్యక్తిని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తర లించడాన్ని అక్రమ రవాణా అంటారు. ఇవి ఎక్కువగా బంధువులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు, బాగా తెలి సిన వారు చేస్తుంటారు. అక్రమ రవాణాకు గురైన వ్యక్తుల చేత బలవంతపుశారీరక శ్రమ, అవయవ అక్రమ రవాణా, మత్తు పదార్థాలవిక్రయం, వ్యభిచార గృహాలకు తరలిం చడం, ప్రమాదకర పరిశ్రమల్లో పని చేయించడం జరుగు తుంది. దీనికి ఎక్కువగా గురయ్యే వ్యక్తులు ప్రథమంగా పిల్లలు తర్వాత సామాజికంగా వెనుకబడిన కులాలవారు అందులో మరీ ముఖ్యంగా మహిళలు ఉంటారు. పిల్లల విషయానికి వచ్చినప్పుడు ఇంటినుండి పారిపోయిన పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, కిశోర బాలికలు ప్రేమపెళ్లి ద్వారా మోసపోయే పిల్లలు, వీధి బాలలు, అనాధ పిల్ల లు, లైంగిక వేధింపులకు గురయ్యే కుటుంబాల పిల్లలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రామేశ్వర్

సామాజిక మాధ్యమాలను ఎక్కువగా ఉపయోగించుకునే పిల్లలు మొదలగు పిల్లలు ఎక్కువగా అక్రమ రవాణాకు గురవుతుంటారు.మన గ్రామీణ ప్రాంతాల్లో వలస ప్రాం తంలో, ఇటుక బట్టీలలో, సీజనల్ వ్యవసాయ కూలీ పనులలో, వెట్టిచాకిరి పనులలో, ఇళ్లల్లో పనిచేస్తున్న పిల్లలు అక్రమ రవాణాకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది.కావున మీరందరుఅప్రమత్తంగా ఉండి హెల్ప్ లైన్ నంబర్‌ను విరివిగా ఉపయోగించుకుని ట్రాఫికర్స్ నుండి తప్పించుకోవాలని ఈసందర్భంగా 1098,100, 181 నంబర్‌లను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ షీటీం ఏఎస్ఐ విజయ లక్ష్మి, డిసిపిఓ నిరంజన్, సకి నిర్వాహకురాలు సునిత, చైల్డ్‌లైన్ అరుణ, సిడబ్ల్యుసి మెంబర్ విష్ణు, ఎస్‌వికె ప్రాజె క్టు కోఆర్డినేటర్ తిరుపాల్,మండల కోఆర్డినేటర్లు శ్రీనివాసు లు, విజయమ్మ, మహేష్, లలిత, రేణుక, షీటీం కొల్లా పూర్,కల్వకుర్తి, అచ్చంపేట,నాగర్‌కర్నూల్ షీటీం సిబ్బంది వెంకటయ్య,వెంకట్‌నాయక్, వెంకట్‌స్వామి, శ్రీను, కళాజాత పోలీస్ తదితరులు ఉన్నారు.




# సత్ప్రవర్తన కలిగిన పాత నేరస్తులపై రౌడీషిట్ ఎత్తివేత

-సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ మనోహర్

**కల్వకుర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిపై పోలీస్ నిఘా ఉంచి వారిపై రౌడీషిట్ ఓపెన్ చేస్తామని జిల్లా ఎస్పీ మనోహర్ హెచ్చరించారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పార్థసారథి ఫంక్షన్‌హాల్‌లో కల్వకుర్తి డివిజన్ పరిధిలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తులు, రౌడీషీటర్లతో జిల్లా ఎస్పీ మనోహర్ సమావేశం నిర్వహించారు. కల్వకుర్తి, వెల్దండ సర్కిల్ పరిధిలో ఉన్న 120 మంది రౌడీ షీటర్లను పిలిపించి వారితో మాట్లాడారు. గతంలో నేరాలు చేసి సత్ప్రవర్తన కలిగి ఉన్న కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని 120 మంది పాత నేరస్తులు, సస్పెక్టుల, రౌడీషీట్లను ఎత్తివేస్తున్నామని ప్రకటించారు. రౌడీషీట్ల నుంచి తొలగించిన వారు సమాజంలో శాంతి యుత జీవనశైలికి అలవాటు పడాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఎవరైన మద్యపానం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించా లన్నారు. సమావేశంలో కల్వకుర్తి డీఎస్పీ గిరిబాబు, కల్వకుర్తి, వెల్దండ సీఐలు సైదులు, రామకృష్ణ,



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ మనోహర్

ఎస్ఐలు రమేష్, నర్సింహ్మలు, రాజు, కురుమూర్తి, శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



నాగులకు పూజలు చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర రూరల్,జులై 2 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీవె ంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం ఘనంగా నాగుల పంచమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగం గానే ఈ వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా తేరు మైదానం వద్దగల నాగులపుట్టకు ఆనవాయితీ ప్రకారం అళహరి వంశీయులు,దేవస్థానం అర్చకులు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్తానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రాయకృష్ణ,ఈఓ పురేందర్‌కుమార్,పర్యవేక్షకుడు నిత్యానం దచారి, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న శాంతిహోమం:** శ్రావణమాసాన్ని పురస్కరించుకొని దేవస్థానంలో నిర్వహించే శాంతిహోమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం గర్భగుడిలో పురో హితులు సాంప్రదాయరీతిలో నిర్వహిస్తున్నారు. సెప్టెంబరు 1 వరకు దాదాపు నెల రోజుల పాటు ప్రతిరోజు దేవస్థానంలో ఈ శాంతిహోమం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే బుధ,గురు,శుక్రవారాలలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించనున్నారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ నిర్వహిస్తారు.

## ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన వైద్యాధికారి



విద్యార్థులతో మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ సుప్రీత

**మల్దకల్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆదేశాల మేరకు మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాలను వైద్యాధికారి డా. సుప్రీత మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య క్రమంలో భాగంగా మల్దకల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా డా. సుప్రీత మాట్లాడుతూ సీజన్‌లో వ్యాధుల పట్ల అందరు అప్ర మత్తంగా ఉండాలని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమం ద్వారా పిల్లలకు రక్తహీనత గల పిల్లలను గుర్తించి వారికి టాబ్లెట్లు ఫోమిర్ పింక్ మాత్రలను ప్రతి సోమవారం మధ్యాహ్నం భోజనం తర్వాత ఆశ కార్యకర్తల ద్వారా ఇవ్వాలని ఆమె సూచి ంచారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సంబం ధించిన వాష్‌రూమ్స్ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థినిలు భోజనం చేసే ముందు వాష్‌రూంకు వెళ్లి వచ్చినత తర్వాత ఖచ్చితంగా హ్యాండ్‌వాష్ చేసుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు ఇమ్మానుయేల్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**వెల్దండ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కనుక సురేష్ సీఎం సహాయ నిధి నుంచి రూ.40వేలు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయ ణరెడ్డి సహకారంతో మంజూరైంది. మంగళ వారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు కేశమల్ల



కృష్ణ కనుక సురేష్‌కు మంజూరైన రూ.40వేల చెక్కును బాధితురాలికి అందించారు. కార్య క్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, సుధాకర్, హరిలాల్, ఆంజనేయులు, కృష్ణయ్య, కుమార్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ నిధులతో అభివృద్ధి పరచుకోవాలి

■ నారాయణపేట జిల్లా కలెక్టర్ డి. హరిచందన

**నారాయణపేట,ఆగస్టు 2 ప్రభాతవార్త :** మంగళవారం జిల్లా కలెక్టర్ డి. హరిచందన నారాయణపేట మండలం అభంగాపూర్ గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను గ్రామ పంచాయతీ నిధుల ద్వారా అభివృద్ధి పరచుకో వాలని అధికారులకు తెలి పారు. అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డితో కలిసి పాఠశాలను పర్యవేక్షించారు. పాఠ శాల ఆవరణలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంపై సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటశాలను పరిశీలించి పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం, మెనూలో ఉన్నటువంటి ఆకు కూర గాయలు వండకుండాఒక్కటే రకమైన సాంబార్ వండడంపై నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి విద్యార్థులకు సరిపడా భోజనాన్ని అందిం చాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించ డంపై పంచాయతీ సెక్రెటరీపై అసంతృప్తి వ్యక్తం చేశారు.రిజిస్టర్‌లను పరిశీలించి అసం పూర్తిగా ఉన్నాయని సెవెన్ రిజిస్ట్రర్‌లను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతి నెలకు ఒకసారి గ్రామ సభను నిర్వహించాలని గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై తీర్మాణం చేయాల న్నారు.గ్రామ పంచాయతీ నిధులతో పాఠశాలను అభివృద్ధి పరచుకోవాలన్నారు. కార్యక్ర మంలో తహసిల్దార్ దానయ్య, ఎంపిడిఓ సందీప్,ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.





గ్రామస్తులతో మాట్లాడుతున్న , పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

# విఆర్‌ఎల సమస్యల పరిష్కారానికి కృషి

-ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న

**కోయిల్‌కొండ,ఆగస్టు 2 ప్రభాతవార్త:** విఆర్‌ఎల సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ గోరటి వెంకటన్న తెలిపారు. విఆర్‌ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నను విఆర్‌ఎలు ఘనంగా సన్మానించి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లాలని మండల విఆర్‌ఎలు విజ్ఞప్తి చేయగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

**విఆర్‌ఎలకు వెంటనే పేస్కేల్ అమలు చేయాలి: బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి...** మండలంలో విఆర్‌ఎలు చేపట్టిన నిరవదిక సమ్మెకు మండల బిజెపిశాఖ మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. విఆర్‌ఎల సమస్యలు పరిష్కారమయ్యే



గోరెటి వెంకన్నకు వినతి పత్రం ఇస్తున్న విఆర్‌ఎలు



వరకు ప్రభుత్వంపై పోరాడతామని ఆయన అన్నారు. జిల్లా బిజెపి నాయకులు గడ్డం గోపాల్ ఇతర నేతలతో కలిసి ఆయన మాట్లా డుతూ విఆర్‌ఎల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా విఆర్‌ఎలకు ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలన్నారు. బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు సైతం విఆర్‌ఎల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీయడం జరు గుతుందన్నారు. మండల బిజెపి మాజీ అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, నాయకులు బి.శ్రీధర్, రాములుగౌడ్, వేణు తదితర నేతలు విఆర్‌ఎలకు మద్దతు ప్రకటించిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా విఆర్‌ఎల జెఎసి కన్వీనర్ రాంచంద్రయ్య, కో కన్వీనర్ కె. యాదగిరి, నాయకులు సురేష్, గోపాల్, హనుమంతు, రాములు, ఆంజనేయులు, భీమన్న, ఆనంద్, సంధ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఎల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-బిఎల్‌ఎఫ్ అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షుడు వేడిపూరి రాధాకృష్ణ



మాట్లాడుతున్న బిఎల్‌ఎఫ్ అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షుడు వేడిపూరి రాధాకృష్ణ

**అచ్చంపేట,ఆగస్టు2 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవరగ ంలో బల్మూరు మండలం కార్యాలయం ముందు విఆర్‌ఎలు గత తొమ్మిదిరోజులుగా నిరవధిక సమ్మెకు బిఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ అధ్యక్షులు మేడిపూడి రాధాకృష్ణ మద్దతు ప్రక టించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్య మంత్రి విఆర్‌ఎలకు అసెంబ్లీలో ఇచ్చిన హామీలు పేస్కేల్ జిఓ తక్ష ణమే అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్క రించబడతాయని బిఎల్‌ఎఫ్ నమ్మకం, విఆర్‌ఎలు చేస్తున్న పోరా టానికి బిఎల్‌ఎఫ్, బిసి కులాల ఫెడరేషన్ మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి విఆర్‌ఎల జెఎసి తో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడానికి ముందుకు రావాలని లేనిచో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిసి కులాల ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎంఎ గౌడ్, బిఎల్‌ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రావణ్‌కుమార్, బిఎల్‌పి మహిళా రాష్ట్ర నాయకురాలు తిరుపతమ్మ, రాజు, వెంకటయ్య తదితర బిఎల్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ మిషన్ల పంపిణీ



బయో మెట్రిక్ మిషన్లు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ డి. హరిచందన

**నారాయణపేట,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో మహిళా సంఘాల సభ్యులకు జిల్లా కలెక్టర్ హరిచందన బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ చేశారు. జిల్లాలో బిసి సకి అనగా బిజినెస్ కరస్పాండెంట్ సిస్టం దీని ద్వారా గ్రామాల్లో ఉండే మహిళా సంఘాలకు, సామాన్య ప్రజలకు బ్యాంకు సేవలను అనుసంధానం చేస్తూ వారికి దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డి. హరిచందన చేతుల మీదుగా ఉచిత బయోమెట్రిక్ మిషన్లను పంపిణీ చేస్తూ గ్రామాల్లో 10 వేల రూపాయల వరకు బ్యాంకులకు అనుసంధానంగా బిసి సభ్యుల ద్వారా లావా దేవీలు జరుపుకొనుటకు అవకాశం ఉంది. కావున మీమీ మండలాల్లో, మీమీ గ్రామాల్లో సామాన్య ప్రజలకు, మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తూ ఆర్థిక పరమైన లావాదేవీలు జరిపిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉండాలని సూచిం చారు. పంపిణీ కార్యక్రమంలో డిఆర్‌డిఓ గోపాల్ నాయక్, ఎల్‌డిఎం విజయ్ కుమార్, అడిషనల్ డిఆర్‌డిఓ సిఎస్‌సి డిస్ట్రిక్ట్ మేనేజర్, బిసి సచ పాయింట్ పర్సన్స్ పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**వెల్దండ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్లు రాములమ్మ, అరుణలు అన్నారు. మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలకు తల్లిపాలు విలువలపై అవగాహన కల్పించారు. డబ్బా పాలు పాటించడం ద్వారా చిన్నారులు అనారోగ్యానికి గురవుతారని, శారీరక లోపాలు ఉంటాయని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమన్నారు. గర్భిణీ, కిశోర బాలికలకు గుడ్లను అందించారు.



## గద్వాలలో జరగబోయే ధర్నాకు భారీగా తరలిరండి
### -నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకుల పిలుపు


మాట్లాడుతున్న ధరూర్ మండల అధ్యక్షుడు పరశురాముడు

**ధరూర్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** ధరూర్ మండల కేంద్రంలోని శక్తి కాంప్లెక్స్ ఆవరణలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల కమిటి నాయకులు మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ధరూర్ మండల అధ్యక్షుడు పరశురాముడు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు అలాగే దళితబంధు పథకం, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, రేషన్ కార్డుల వంటి పథకాలను మంజూరు చేయాలని రేపు గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ వైఎస్సార్ చౌక్‌లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్ట రేకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ హాజరవుతున్నారు. ఈ ధర్నాకు ధరూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి సమన్వయకర్త నెట్టెంపాడు గోవిందు, ఎల్లప్ప,నాగేష్, జగదీష్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


మర్రిపల్లి గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

**ఉప్పునుంతల,ఆగస్టు2 ప్రభాతవార్త:** గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ విజయభాస్కర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండలంలోని మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాలలో ఎంపిడిఓ పర్యటించారు. గ్రామాలో ఉన్న నర్సరీ, హరితహారం కింద నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఎంపిడిఓ విజయభాస్కర్‌తో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, ఈజీఎస్ ఏపిఓ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మణ్, జ్యోతిలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, మృతుడు సాయికుమార్ (ఫైల్)

**ఉప్పునుంతల,ఆగస్టు2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన బింగి సాయి కుమార్ (19) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపారు. సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతునితో పాటు ఉప్పునుంతలకు చెందిన మేడమోని నాగార్జున పల్సర్ 220 బైక్ నం. టిఎస్ 10 ఎఫ్‌బి 1498 నంబర్‌గల వాహనంపై సోమ వారం రాత్రి 11.30 గం.ల సమయంలో అచ్చంపేటకు వెళ్తూ ఉప్పునుంతల శివారులోని కట్లబండ సమీపంలో అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో అదుపుతప్పి వ్యవసాయ పొలంలో పడి బింగి సాయికుమార్‌కు తల పగలడంతో అక్కడికక్కడే మృతి చెందగా మేడమోని నాగార్జున గాయాలతో పడి ఉండడంతో మంగళవారం తెల్లవారుజామున పొలాలకు వెళ్లిన గ్రామస్తులు సంఘటనపై సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలం వద్దకువెళ్లి క్షతగాత్రున్ని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు ఉప్పునుంతలకు చెందిన బింగి శ్రీను, సైదమ్మల ఏకైక కుమారుడుగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని తండ్రిఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోస్టుమార్టం అనంతరంకుటుంబ సభ్యులకుఅప్పటించినట్లుఎస్సై శేఖర్‌గౌడ్ తెలిపారు. నా కుమారుడి మృతికి కారకుడైన నాగార్జునపై చర్యలు తీసుకోవాలి...నా కుమారుడు సోమవారం సాయంత్రం 4 గం.ల సమయంలో ఇంటినుంచి బయటికి వెళ్లాడు. రాత్రి 9 గం.ల సమయంలో ఇంటికి రమ్మని ఫోన్ చేయగా వస్తానని చెప్పి తన స్నేహితుడైన నాగార్జున వెంట రాత్రి వేళల్లో వెళ్లడంతో ఈ సంఘటన జరిగింది.తన కొడుకును బైక్‌పై ఎక్కించుకుని వెళ్లి రోడ్డు ప్రమాదం జరగడంతో నాగార్జునపై చర్యలు తీసుకోవాలని మృతుని తండ్రి బింగిశ్రీను ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కుంగిన తాత్కాలిక కల్వర్టు: రాకపోకలకు అంతరాయం


కుంగిన తాత్కాలి కల్వర్టు రోడ్డు,


వాగులో ఒరిగిన కరెంట్ స్తంభం

**ఖిల్లాఘనపురం,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండల కేంద్రం నుండి మహబూబ్‌నగర్ కు వెళ్లే ప్రధాన రహదారిపై రైస్ మిల్ దగ్గర నూతన బ్రిడ్జి నిర్మాణం చేస్తున్న తరుణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కల్వర్టు ఒక్కసారిగా కూలిపోవడంతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులు నెమ్మదిగా జరుగుతుండడంతో ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు తాత్కాలి కంగా ఏర్పాటు చేసిన పైపులు, చెత్తాచెదారంతో మూసుకుపోవడంతో వాగు నుండి వచ్చే నీరు వరద తాకిడికి కల్వర్టు పూర్తిగా కుంగిపోయింది.ఉదయం సమయంలో ప్రయాణికులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు పరీక్ష రాసే విద్యార్థులకు మహబూబ్‌నగర్‌కు యబస్సులు వెళ్లకపోవడంతో నిరాశ చెందుతూ ద్విచక్ర వాహనాలపై ఇబ్బందులు పడుతూ పరీక్షకు వెళ్లారు. నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు . అనంతరం గుత్తేదారు తాత్కాలి కల్వర్టును మరమ్మతు చేపట్టి అదనంగా పైపులు వేసి మట్టిపోయంతో రాకపోకలు కొనసాగామి వాగులో ఉన్న కరెంట్ స్తంభం కిందకు వాలిపోయి కనబడింది . విద్యుత్ అధికారులు వెంటనే విద్యుత్ స్తంభాన్ని సరి చేసి ప్రమాదాన్ని తప్పించాలన్నారు .

## హాలో బీసీ ఛలో ఢిల్లీ పోస్టర్ విడుదల

**మహబూబ్‌నగర్ టౌన్,ఆగస్టు2, ప్రభాతవార్త:** ఈ నెల 7,8,9 తేదీల్లో చేపట్టనున్న హాలోబీసీ ఛలో ఢిల్లీ పోస్టర్లను బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక టీఎన్‌జీఓ భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీయువజన సంఘం రాష్ట్ర నాయకులు సిర్ర వంశీ ముదిరాజ్,దోమ వెంకటయ్య, జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీలకు కేంద్రమంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని,జనాభా ప్రాతిపదికన ప్రభుత్వాలు చేపట్టే ప్రతి సంక్షేమ పథకాల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ చేపట్టనున్న కార్యక్రమానికి జిల్లాలోని బీసీలు తరలి రావాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఉప్పునుంతల,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండలంలోని పెనిమిళ్ల గ్రామానికి చెందిన గోరిచిట్టి మృతి చెందడంతో మంగళవారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ జక్కా చంద్రశేఖర్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు సర్పంచ్ కట్ట వెంకటయ్య, ఉపసర్పంచ్ స్వాతి అశోక్‌గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

## నేడు ఛలో హైదరాబాద్

**మహబూబ్‌నగర్ టౌన్,ఆగస్టు2, ప్రభాతవార్త:** సీఐటీయూ అనుబంధ సంఘం నిర్మాణం ట్రాన్స్‌పోర్ట్ హమాలీస్ ఆధ్వర్యంలో నేడు ఛలో హైదరాబాద్ చేపట్టనున్నామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భవన నిర్మాణ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ రంగంలోని ఆటో, డీసీఎం, లారీ, క్యాబ్స్ తదితర డ్రైవర్లు హైదరాబాదలో జరిగే కార్యక్రమానికి తరలి రావాలని కోరారు.భవన నిర్మాణ కార్మికులకు సంబంధంచిన సమస్యలు ఏండ్లతరబడి పెండింగ్‌లో ఉన్నాయని ప్రకటనలో పేర్కొన్నారు.సాధారణ మరణం, ప్రమాద మరణం, పెళ్లికానుక, కానుపు తదితర క్లైములు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని 50 ఏండ్లు వయసు పైబడిన వారికి 5వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాద భీమా చట్టం తేవాలని, ట్రాన్‌పోర్టు రంగంలో సేవలందించే డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జరగనున్న కార్యక్రమానికి కార్మికులంతా తరలి రావాలని కోరారు.

## అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**అమరచింత,ఆగస్టు 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాక్షత్ అసెంబ్లీలో వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయడం లేదని తక్షణమే వీఆర్ఏ లకు ఇచ్చిన హామిలను ప్రభుత్వం అమలు చేయాలని అమరచింత మండల వీఆర్ఏ (జేఏసీ) అధ్యక్షుడు మహిమూద్, మునిస్వామి డిమాండ్ చేశారు . రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు 9వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం వీఆర్ఏలు చేస్తున్న తమ శిబిరాలను చీపురుతో శుభ్రం చేసి నిరసన వ్యక్తం చేశారు. గత 9రోజులులుగా వీఆర్ఏ లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందిచకపోవడం శోభనీయమని ఇప్పటికైన ప్రభుత్వం ఇచ్చిన హామిలను అమలు చేయాలని లేనిచో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏలు అర్జున్, నారీ, విష్ణు, వెంకటన్న, గోవర్దన్, వెంకటన్న, హనమంతు ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

### సీఎం కెసిఆర్ నాయకత్వంలో మత్స్యకారుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


మత్స్యకారులకు సొసైటీ గుర్తింపు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

**ధరూర్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మత్స్యకారుల సంఘం గద్వాల మండలం మేళచెరువు, గట్టు మండలం ఇందువాసి గ్రామాలకు చెందిన మత్స్యకారులు నూతనంగా ఏర్పాటైన సొసైటీలకు సర్టిఫికెట్లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన మత్స్యకారులు ఎమ్మెల్యేను శాలువా,పూలదండతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సీఎం కెసిఆర్ నాయకత్వంలో మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మత స్య కారుల కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. మోటార్ వాహనాలు, మత్స్యకారుడు ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు ప్రతి ఒక్కరి సొసైటీలో సభ్యత్వాన్ని చేయాలని జిల్లా అధికారి సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపిపిలు విజయ్‌కుమార్, ప్రతాప్‌గౌడ్, జడ్పీటిసి రాజశేఖర్, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ సంజీవులు, సర్పంచ్ వాసు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, జిల్లా మత్స్యకారుల శాఖ అధికారి రూపేందర్‌సింగ్, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, తెరాస పార్టీ నాయకులు జంబురామన్‌గౌడ్, రాజు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి



పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మంగళవారం పింగళి వెంకయ్య 146వ జన్మదినం సందర్భంగా వనపర్తి జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో పింగళి వెంకయ్య కుఘనంగా నివాళి అర్పించారు . ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధులు, జువాలజీ ప్రొఫెసర్ వ్యవసాయ పరిశోధకులు 19 సంవత్సరాలకే బ్రిటీష్ ఆర్మీలో పని చేయడం జరిగిందని గుర్తు చేశారు. వీరి త్యాగం మరవలేనిదని కాషాయం, తెలుపు, ఆకుపచ్చ ఈ మూడు రంగులలో తెలుపు శాంతికి చిహ్నం,ఆకుపచ్చ పచ్చని పంటలకు,కాషాయం శౌర్యానికి నిదర్శంగా జాతీయ జెండాను రూపొందించారని తెలిపారు .ఆనాడు దీర్ఘ దృష్టితో జాతీయ జెండాను రూపకల్పన చేసి భారత దేశంవ్యాప్తంగా జాతీయ జెండాను ఎగరవేస్తూ ఇవాళ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆజాద్ కి అమృతోత్సవంలో భాగంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేయాలని ప్రధాన మంత్రి పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు . కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి గ్రామాణ,పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు జాతీయ జెండాను ఎగరవేసి విధంగా చూడాలని కులాలకు అతీతంగా మనమంతా ఒక్కటే విధంగా ఒక కుటుంబంమాదిరిగా సాగాలని భారతదేశ: శాంతి యుతంగా ఉండాలని ఎలాంటి వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రజలు కలిసి వచ్చి జాతీయతకు నాంది పలకాలని ఆయన సూచించారు . ప్రపంచ దేశాల్లో భారతదేశం వైపు చూస్తున్నాయని నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలు బడుగు బలహీనా వర్గాలకు ఇవ్వడం జరిగిందని అన్నారు. అన్ని రకాల ప్రజల సహాయ సహకారాలు అందిస్తున్న సందర్భంగా మన కార్యకర్తలుగా ప్రజలకు దగ్గర ఉండి చేరువై సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని తెలియజేశాడు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్యను స్మరించుకుంటూవారి యొక్క జ్ఞాపకాల వారి యొక్క సేవలను గుర్తించి కొన్ని కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సుమిత్ర, జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, జిల్లా కార్యదర్శి బీజేపీ కొమ్ము సామిల్ కుమార్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మధు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూగూరు రాము, పట్టణ కార్యదర్శి రాయన్న, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఉన్నారు.



**పాలిటెక్నిక్ కళాశాలలో:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు భారత జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారం ప్రకాష్ మాట్లాడుతూపింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ రూపకర్త పింగళి వెంకయ్య 1916 లో భారత దేశానికి ఒక జాతీయ పతాకం అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించాడు. పింగళి వెంకయ్య తెలుగు వాడు కావడం గర్వించదగ్గ విషయం దానితో పాటు జాతీయ జెండాకు పురుడుపోసుకున్న ది ఆంధ్ర ప్రాంతం కావడం ప్రతి ఒక్క తెలుగు వాడు గర్వించదగ్గ విషయమని అన్నారు. మహాత్మగాంధీ పిలుపునందుకొని 1906 నుండి 1921 వరకు భారతస్వాతంత్ర్య ఉద్యమంవందేమాతర ఉద్యమం హోమ్రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమం జాతీయోద్యంలో పాల్గొన్నారు.1906 నుండి1921 వరకు జాతీయ జెండాను రూపొందించాలని మహాత్మ గాంధీ సూచన మేరకు వెంకయ్య జాతీయ జెండాను తయారు చేయాలనుకున్నాడు. వెంకయ్య కాషాయం రంగును గాంధీజీ ఆకు పచ్చ రంగును తీసుకొని ఆ రెండు రంగులతో జెండాను తయారు చేశారు మధ్యలో రాట్నం గుర్తు వేసి జెండా తయారు చేసారు. మరి కొంత కాలంతరువాత జెండాను సవరించి కాషాయంరంగు త్యాగానికి, తెలుపు రంగుశాంతికి, ఆకుపచ్చ రంగు పచ్చదనానికి గుర్తుగా మూడు రంగుల జెండాను తయారు చేశారు. ఆర్య సమాజ ఉద్యమకారుడు లాల్ హుస్సేన్ రాజు ధర్మచక్రం మధ్యలో ఉండాలని తీసుకొని, జెండను తయారు చేసేందుకు 30 దేశాల పతాకాలను వెంకయ్య సేకరించి పరిశోదించి జెండాను ఆవిష్కరించి జెండాను తయారు చేసి మువ్వన్నెల జెండాను మూడు విభాగాలతో తయారు చేసిన ఘనత పింగళి వెంకయ్య ది అని ఆయన అన్నారు . కార్యక్రమంలో దాజ నాయకంటి నరసింహశర్మ, కవి గాయకుడు విబూది ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగవుల వెంకటసానంమి, బోయ హక్కుల పోరాట సమితి నాయకులు కావలి బాలస్వామి నాయుడు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు బండలయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం వనపర్తి జిల్లా నాయకుడు భాస్కరాచారి,రెడ్డి సేవాసంఘం నాయకుడు రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

**ఖిల్లాఘనపురం,ఆగస్టు2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ పథాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సామాజిక కార్యకర్త కమ్మరి గోపి ఆధ్వర్యంలోపింగళి వెంకయ్యకు ఘననివాళి అర్పించారు.జెడ్పీటీసీ సామ్యా నాయక్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మ గాంధీ ఆదేశాల మేరకు ఆకుపచ్చ, కాషాయం రంగులతో పాటు తెలుపు రవ గును చేర్చి త్రివర్ణ జెండాను రూపొందించారని అన్నారు. పింగళి వెంకయ్యకార్మిక కర్షకులపై ఆధారపడిన భారతదేశం ఎల్లప్పుడు సుబి.క్షంగా ఉండాలని కాషాయ ఆకుపచ్చ వర్ణాన్ని త్రివర్ణ పతాకంలో చేర్చా రని గుర్తు చేశారు.పింగళి వెంకయ్య దేశానికి ఎనలేని సేవలందిం చారని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్,బిక్కన్న స్కూల్ విద్యార్థులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరికలు


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఈటల

**వనపర్తి టౌన్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు డా.ఏ.రాజవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ 15వ వార్డుకు చెందిన రఘు యాదవ్ మరియు రఘు మిత్ర బృందం 20 మంది శామీర్‌పేటలో బీజేపీ చేరికల కమిటీ ఛైర్మెన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన రఘు అతని మిత్రబృందానికి ఎమ్మెల్యేఈటల రాజేందర్ బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ వనపర్తి నియోజకవర్గం నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ, నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే బీజేపీకి సంస్థాగత బలమైన నియోజకవర్గాల్లో వనపర్తి ఒకటని ఆయన అన్నారు . వ్యవసాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న వనపర్తిలో ప్రజలు టీఆర్ఎస్ పార్టీ పట్ల వ్యతిరేకంగా ఉన్నారని టీఆర్ఎస్ పార్టీకి బలమైన ప్రత్యామ్నాయం బీజేపీయేనని ప్రజలు బలంగా నమ్ముతున్నారని ఆయన తెలిపారు. సమిష్టిగా పని చేస్తే రానున్న ఎన్నికల్లో వనపర్తి లో బీజేపీ గెలవడం పెద్ద కష్టమేమి కాదని ఆయన నాయకులకు సూచించారు. నూతనంగా పార్టీలో చేరిన వారిలో రాములు, గోపాల్, శివ, కృష్ణ, నరేష్ చారి, వెంకటేష్‌చారి, మధుచారి, ఉదయ్‌చారి, నరేష్, హరీష్, రవి,భాస్కర్, చందు, రవి,వినయ్, రాహుల్,ఆనంద్,రవి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి,బి.కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నారాయణ, కె.మాధవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడుఎ.సీతారాములు,జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రబాకర్,కోశాధికారి భాశెట్టి శ్రీను,అధికార ప్రతినిధులు బచ్చు రాము, సంతోష్‌కుమార్,పట్టణ అధ్యక్షుడు బోయేళ్ల రామ్మోహన్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు విక్రం తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వీఆర్ఏల నిరసన


తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంట వార్పు చేస్తున్న వీఆర్ఏలు

**శ్రీరంగాపురం,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వీఆర్ఏ ల నిరసన కార్యక్రమంలో వనపర్తి జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి కె తిరుపతయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు గత జూలై నెల 20, 21, 22 తేదీలలో కలెక్టర్ కార్యాలయం దగ్గర శాంతి యుతంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు . ముఖ్యమంత్రి కేసీఆర్ 2017 ఫిబ్రవరి 24న మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని వీఆర్ఏలకు పేస్కేల్ తరహా వేతనాలను అదేవిధంగా విద్యార్హతను బట్టి పదోన్నతులు కల్పిస్తామని చెప్పడం జరిగింది . మళ్లీ ఇదే విషయాన్ని తెలంగాణ రాష్ట్రంలో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తున్న సందర్భంలో 2020 సెప్టెంబర్ 9 నాడు వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ వీఆర్ఏలకు పేస్కేల్ మరియు విద్యార్హతను బట్టి పదోన్నతులు అదే విధంగా 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి తెలియజేశారు . ఇచ్చిన హామిని నేటికి ఐదు సంవత్సరాలు గడుస్తున్న అమలుకు నోచుకోవడంతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి 23వేల మంది వీఆర్ఏ లు నిరాశకులైన రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జూలై25 నుండి నిరవధిక సమ్మెకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి వీఆర్ఏలు నిర్ణయించుకోవడం జరిగింది . నేటితో ఈ యొక్క నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది.దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా టీ (చాయ్) తయారు చేసి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు పోసి నిరసనలు తెలిపారు. ఇప్పటికైన ముఖ్యమంత్రివీఆర్ఏ ఆవేదనను గమనించి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించి 23వేల మంది వీఆర్ఏ కుటుంబాలల్లో వెలుగులు నింపాలని కోరారు.కార్యక్రమంలో బీఎస్పీ సోషల్ మీడియా కన్వీనర్‌రమేష్, ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, బీఎస్పీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఆర్‌పి బీసన్న, బీఎస్పీ సీనియర్ నాయకులు డి.శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు . కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షుడు ఎస్.రాములు, వైస్ ఛైర్మెన్ కావళి శాంతమ్మ, కో ఛైర్మెన్ కొమ్ముల స్వామి, మండల అన్ని గ్రామల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

## విరివిగా మొక్కలు నాటడం అలవర్చుకోవాలి

### మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహ్ములు


కాలనీ ప్రజలకు మొక్కలు అందజేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహ్ములు

**మహబూబ్‌నగర్ టౌన్,ఆగస్టు2, ప్రభాతవార్త:** పర్యావరణం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ కేసీ నర్సింహ్ములు అన్నారు.మంగళవారం హరిత హారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 20 వార్డు మర్లు ప్రాంతంలో మున్సిపల్ కో అప్షన్ మెంబర్ మహ్మూద్ ఆలీ,కౌన్సిలర్ అనంతరెడ్డివార్డులోని ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని, పెరుగుతున్న జనాభా వల్ల పట్టణంలో కాలుష్యం పెరగకుండా ఉండాలంటే మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఇంజనీర్ మహ్మద్‌యూనిస్, ఏఈ ఆనంద్, సీఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

## కంసాన్‌పల్లిలో హరితహారానికి శ్రీకారం

**ఉప్పునుంతల,ఆగస్టు2 ప్రభాతవార్త:** హరితహారం కార్యక్రమం కింద మంగళవారం మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంసాన్‌పల్లి నుంచి ఉప్పునుంతలకు వెళ్లే మార్గంలో మొక్కలు నాటి నీరు పోశారు.కార్యక్రమాన్ని ఎంపిడిఓవిజయభాస్కర్ పరిశీలించారు. ఎంపిడిఓతోపాటుపంచాయతీకార్యదర్శి, గ్రామస్తులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**శ్రీరంగాపురం,ఆగస్టు2 ప్రభాతవార్త:**మండల పరిధిలోని జానంపేట గ్రామానికి చెందిన కొత్త తెలుగు కృష్ణమ్మ కూతురు అనారోగ్యంతో మంగళవారం చనిపోవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ టి.వెంకటేశ్వర్ రెడ్డి రెండు వేల రూపాయలఆర్థిక సాహాయం అందించారు.అదేవిధంగా లేబర్ కాంట్రాక్ట్ కొత్తకోట గుంత మల్లేష్ రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నరసింహ, టీఆర్ఎస్ సోషల్ మీడియాకన్వీనర్‌అబ్దుల్‌ఖయ్యూం, మండల టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కురుమన్న, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడుచంద్రయ్య,జయపాల్‌రెడ్డి, కతలయ్య పాల్గొన్నారు.

## బీఎస్పీ సభను విజయవంతం చేద్దాం..



**శ్రీరంగాపురం,ఆగస్టు 2 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో ఈనెల 7వ తేదీన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా జరగబోయే బహుజన రాజ్యాధికార సంకల్ప సభ విజయవంతం కావాలని మండల కేంద్రంలో పోచమ్మ గుడి దర్శనం చేసుకొని అనంతరం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాన్ని అందిస్తూ సభకు గ్రామ ప్రజలను ఆహ్వానించిన శ్రీరంగాపురం టౌన్ బహుజన సమాజ్ పార్టీ కమిటీ . కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బహుజన రమేష్, పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌పి బీసన్న,మండలబహుజన సమాజ్ పార్టీ కన్వీనర్ డి.శ్రీనివాస్, వార్డు మెంబర్‌చంద్రశేఖర్, టౌన్ నాయకులు భాస్కర్, లక్ష్మన్, రాము, ముని, గూడెం రాములు తదితరులు పాల్గొన్నారు .

## బల్సుపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బల్సుపల్లిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఐసిడిఎస్ సూపర్‌వైజర్ శైలజశ్రీ ,సర్పంచ్ సరోజ శంకర్,కార్యదర్శి కిరణ్,అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు డిక్లరేషన్ అమలు
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ



మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

**లింగాల,ఆగస్టు 2 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు పరిచి రైతులకు న్యాయం చేస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. రైతు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రెండవరోజు మంగళవారం మండల పరిధిలో కోమటికుంట,శాయిన్‌పేట, దత్తారం గ్రామాలలోకాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలను పట్టించేకోక ద్వంద్వ విధానాలను అవలంబిస్తూ ఉండడంతో రైతుల పరిస్థితి దీనంగా మారిందని అన్నారు. రైతుల సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ రైతుల పక్షాన నిలిచి రైతేరాజు సంకల్ప సాధనలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. రైతులకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు డిక్లరేషన్‌లోని వివిధ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు డిక్లరేషన్‌లోని వివిధ రైతు సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న రైతు రచ్చ బండకు గ్రామాలలో అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించి, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని అన్నారు. కాంగ్రెస్ విధి విధానాలు, రైతు డిక్లరేషన్‌లోని అంశాలను గూర్చి విపులంగా వివరించారు.ఎంపిపి లింగమ్మ, వైస్ ఎంపి పి నారాయణ గౌడ్,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు,మండలయువజన కాంగ్రెస్ అధ్యక్షులుడా. శ్రీనివాస్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పూజారి వెంకటయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి: ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్



నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**జడ్చర్ల,ఆగస్టు 2 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుపెట్టి చట్ట బద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో భాగంగా మంగళవారం జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని మాట్లాడిన వాళ్ల అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా కనీసం వర్గీకరణ విషయంలో ఎనిమిది నిమిషాలు కూడా మాట్లాడనటువంటి దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో వర్గీకరణ అంశాన్ని త్వరగా పరిష్కారం చేస్తామని మాట్లాడిన విషయాన్ని మరిచిపోయి, వారి మేనిఫెస్టోలో లేనటువంటి అనేక అంశాలను రాత్రికి రాత్రే ప్రతిపక్షాలతో సంబంధం లేకుండా బిల్లులను పాస్ చేసినటువంటి కేంద్ర ప్రభుత్వానికి అన్ని ప్రతిపక్ష పార్టీల మద్దతు ఉండి అచలపక్ష నాయకులు ఢిల్లీలో మాట్లాడిన వర్గీకరణ అంశాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వానికి భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ భూస్థాపితం చేయడానికి మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశంపై ఢిల్లీలో ఎందుకు మాట్లాడడం లేదని, ప్రతిపక్ష పార్టీలకు మాదిగల మీద ప్రేమ లేదని స్పష్టమవుతున్నదని, వారి జెండాల విషయంలో అనేక సందర్భాలలో ఢిల్లీ కి వెళ్లి మాట్లాడిన మీరు ఈరోజు మౌనం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్‌పి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంఛార్జి టైగర్ జంగయ్య మాదిగ, జిల్లా కో కన్వీనర్ బచ్చల వినోద్‌కుమార్ మాదిగ, బాలానగర్ మండల ఇంఛార్జి నందారం యాదయ్య, రాజాపూర్ మండల అధ్యక్షులు నరిగే యాదయ్య మాదిగ, సీనియర్ నాయకులు పెరుమాళ్ల జంగయ్య మాదిగ, మల్లేపల్లి కృష్ణ మాదిగ, రాఘవేందర్, బూరుగుపల్లి యాదయ్య, సర్పంచ్‌లు శాంతయ్య, ఆంజనేయులు, రవిమాదిగ, చెన్నకేశవులు మాదిగ, యాదయ్య మాదిగ, రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన వీఆర్ఎల సమ్మె



వీఆర్ఎల దీక్షకు మద్దతు తెలిపిన ప్రజలు

**ధరూర్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** ధరూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఎల సమ్మె 9వ రోజుకు చేరింది. గత 9 రోజులుగా దీక్షలు చేస్తున్న వీఆర్ఎలకు అండగా మేముంటామని మండల కార్యాలయానికి వచ్చే ప్రజలు సంఘీభావం తెలిపారు. మా సమస్యలు ప్రభుత్వం త్వరగా పరిష్కరించే విదంగా మాకు మద్దతు కోరినట్లు తెలిపారు. వీఆర్ఎలకు పేస్కేల్ వెంటనే అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఎలకు వెంటనే పదోన్నతి కల్పించాలని వారు కోరారు.

## అందుబాటులో పశుగ్రామ విత్తనాలు

**కోయిల్‌కొండ,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండలంలోని రైతాంగానికి పశుగ్రాసం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల పశువైద్యాధికారి డా. రేవంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశుగ్రాసం విత్తనాలు 25 శాతం సబ్సిడిపై రైతులకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మేతజొన్న 5 కేజీల బ్యాగు ధర రూ. 110లు, మొక్కజొన్న విత్తనాలు 5 కేజీల బ్యాగు రూ.75 లుగా ధర నిర్ణయించడం జరిగిందన్నారు. పశుగ్రాసం విత్తనాలు మండలంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రాలు కోయిల్‌కొండ, అంకిళ్ల, పశువైద్య ఉప కేంద్రాలైన అభంగ పట్నం, కొత్లాబాద్ గ్రామాలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అవసరమైన రైతులు ఆయా కేంద్రాలలో పశుగ్రాసం విత్తనాలు పొందవచ్చన్నారు.

## కార్మికుల వేతనాల్లో కోత విధిస్తే సహించం



**మహబూబ్‌నగర్ టౌన్ ఆగస్టు2, ప్రభాతవార్త:** ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో కోత విధిస్తే సహించబోమని ఏఐటీయూసీ నాయకులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పీ. సురేష్ అన్నారు. నెల రోజులు కావస్తున్నా కార్మికుల వేతనాలపై కాంట్రాక్టర్లు స్పష్టత ఇవ్వక పోవడం సరైంది కాదని, ఆస్పత్రి కార్మికులకు ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ టెండర్‌లో పొందుపర్చిన విధంగా రూ.15600 వెంటనే వేతనాలు వ్వాలని కోరుతూ మంగళవారం జనరల్ ఆస్పత్రి ఎదురుగా నిరసన తెలిపిన అనంతరం సూపరిండెంట్ డాక్టర్‌రాంకిషన్‌కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.కార్మిక హక్కులఉల్లంఘనకు పాల్పడుతూ ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తున్న శ్రీసాయి సెక్యూరిటీ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని, వేతనాల చెల్లింపు విషయంలో స్పష్టత ఇవ్వాలని, కార్మికులకు యూనిఫామ్స్, రక్షణ వస్తువులు అందించాలని, కోవిడ్ అదనపు కార్మికులను విధుల్లోకి తీసుకో వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, వీరాంజనేయులు,యాదగిరి, శ్రీశైలం,మణ్యం,యాదయ్య,మల్లమ్మ,సరోజ, లక్ష్మి,కవిత, పాల్గొన్నారు.

## 4న వాల్మీకి మహాధర్నా

**మూసాపేట,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండలంలోని వాల్మీకి సంఘ ముఖ్య నాయకుల మంగళవారం మండల కేంద్రంలోని ఐబి అతిథి గృహంలో సమావేశం ఏర్పాటు చేసుకుని వాల్మీకి బోయ కులాన్ని ఎస్టీ గ్రూపులో కలపాలని కరపత్రాలను పంపిణీ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగే వాల్మీకి మహాధర్నా సమావేశం ఏర్పాటు చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా వాల్మీకి కులసంఘ ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వాల్మీకి సంఘం నాయకులు కోరారు. కార్యక్రమంలో మండల వాల్మీకి సంఘం జానంపేట కృష్ణయ్య, కార్యదర్శి బాలయ్య, కోశాధికారి తిరుపతయ్య, ఉపాధ్యక్షులు నారాయణ, అక్షయపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, జానంపేట సర్పంచ్ శ్రీనివాసులు, మండల బిసి సెల్ అధ్యక్షులు కొండయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

# గడప గడపకు కాంగ్రెస్

### కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారం: రంగినేని అభిలాష్‌రావు



గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో అభిలాష్‌రావు

**కొల్లాపూర్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో గడప గడపకుకాంగ్రెస్ పార్టీలో భాగంగా మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రంగినేని అభిలాష్‌రావు పర్యటించడం జరిగింది. జైభీమ్ (4వ వార్డు) కాలనీలో రంగినేని అభిలాష్‌రావు ప్రతి గడపగడపకు తిరుగుతూ వార్డులోని ప్రతి వీధిగుండా తిరుగుతూ, ప్రతి మనిషిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్టసుఖాలను తెలుసుకుని, వారి జీవనోపాధి విధానాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా వారు నివసిస్తున్నటు వంటి ఇండ్లను, పరిసర ప్రాంతాలను చూడడం జరిగింది. ఇప్పటివరకు ఇంది రమ్మ ఇచ్చిన ఇండ్లలోనే మా జీవనాన్ని కొనసాగిస్తున్నామని, మా జైభీమ్ కాలనీ ఇప్పటికి ఇంత అభివృద్ధి చెందిందంటే అది ఒక్క కాంగ్రెస్ ప్రభు త్వంలోనే అభివృద్ధి చెందిందని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క అభివృద్ధి పనులు మా కాలనీకి జరగలేదని కాలనీవాసులు తెలపడం జరిగింది. కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడే మాజీవన విధానం చాలా చక్కగా ఉండేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మాకు 1 శాతం అభివృద్ధి కూడా జరగలేదని వారి బాధను అభిలాష్‌రావుకు తెలియపరిచారు. కాలనీలోని ఉన్న అంగన్‌వాడి కేంద్రానికి ఇప్పటివరకు తాగడానికి మంచినీరు సౌకర్యం, విద్యుత్ సౌకర్యం లేదని ఎన్నోసార్లు అధికారులకు స్థానిక కౌన్సిలర్‌కు, స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్న నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారి సమస్యను అభిలాష్‌రావుతో చెప్పుకున్నారు. కాలనీలోని ప్రతి రోడ్డును, ప్రతి ఇంటిని, ప్రతి ఒక్క మనిషిని సందర్శించిన తర్వాత కాలనీలో ఉన్నటువంటి సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ప్రతి ఒక్క సమస్యను పరిష్కారం చేసి ప్రజలకు న్యాయం చేకూరుస్తామని అభిలాష్‌రావు కాలనీ వాసులకు భరోసానివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ రఫియుద్దిన్, వీపనగండ్ల మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బాబా వీపనగండ్ల యూత్ ప్రెసిడెంట్ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు క్రాంతికుమార్,శరత్‌గౌడ్,సతీష్‌కుమార్, కురుమయ్య, మహ్మద్, అశోక్‌నంద, పరమేష్, ప్రభాకర్, రాజేష్, రాజు, సోహెల్, నాగరాజు,రవి, మల్లేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కలిసికట్టుగా కృషి చేద్దాం

- కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి

**పాన్‌గల్,ఆగష్టు2 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి విజయానికి కలిసి కట్టుగా కృషి చేద్దామని కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు పిలుపునిచ్చారు . మంగళవారం పాన్‌గల్ మండలంలోని గోప్లాపూర్, అన్నారం గ్రామాలలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి కుటుంబ సంక్షేమానికి పెద్ద పీట వేసుకున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో మూడున్నర సంవత్సరాలుగా అర్హులైన పేదలకు ఆసరా పించన్, రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయకపోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.2018 ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మాయమాటలు చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకొని ఏ ఒక్క హామి కూడా అమలు పరచలేదని ఆరోపించారు. గులాబీ జెండాతో గ్రామాలకు వచ్చి మోసపూరిత మాటలు చెప్పే ఎమ్మెల్యేలను, తెరాస నాయకులను తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఏ విధంగా అయితే మేము ఫలాలు అందాయో అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏర్పడితే ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేపట్టాలని చింతపల్లి జగదీశ్వర్ రావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ నాయుడు, డిసిసి కార్యదర్శి బుసిరెడ్డిపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు మంగదొగ్గి సుధాకర్ యాదవ్, కేతెపల్లి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వాసవిమాత వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



వాసవిమాత ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**దేవరకద్ర రూరల్,ఆగష్టు2 ప్రభాతవార్త:** దేవరకద్రలో మంగళవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి.ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ నెల 4 వరకు ఈ అమ్మవారి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలలోని మొదటి రోజు అమ్మవారి సన్నిదిలో గణపతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ధ్వజారోహణం,పుణ్యహవచనం,నవగ్రహ మంటపారాధన,ప్రధాన దేవతల మంటపారాధన,మంగళహారతి,తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రకంకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే నాగుల పంచమి వేడుకలను కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి,జిల్లా అర్యవైశ్య మహిళాసఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**నేడు షోడష ఉపచార పూజ:** దేవరకద్రలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారి సన్నిధిలో షోడష ఉపచార పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.అలాగే అమ్మవారి సన్నిధిలో లలితహోమం,పూర్ణాహుతి,నిత్యఅర్చన తదితర పూజా కార్యక్రమాలను కూడ నిర్వహించనున్నారు.



నాగులకు పూజలు చేస్తున్న భక్తులు

## వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



**ఖిల్లాఘనపురం,ఆగష్టు 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ భవనంలో మంగళవారం చేనేత దుస్తుల ఆవశ్యకత ధరించడం చేయూత నివ్వడం అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించినట్లు ఎంఈఓ ఉషారాణి తెలిపారు. ఈనెల 7వ తేదీన జాతీయ చేనేత పరిశ్రమల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలకు వివిధ పాఠశాలల్లోని 16 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానంచేయడం జరిఉతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శ్రీనివాసులు, కృష్ణమోహన్, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో సాధారణ కాన్పులు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులు

**గోపాల్‌పేట,ఆగష్టు2 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పులు పెంచేందుకు కృషి చేయాలని డిప్యూటి జిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులు సూచించారు. డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో ఆశాకార్యకర్తల నెల వారి సమీక్ష సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి కాన్పుల సంఖ్య పెంచాలని గర్భవతులకు3,4 నెలల్లో గైనకాలిజిస్టు డాక్టర్ తో పరీక్షలు చేయించాలని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు తెలియపరచాలని దోమల ద్వారా వచ్చే మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, ఫైలేరియా జ్వరాలు రాకుండ ప్రతి శుక్రవారం గ్రామాలలో డ్రై డే పాటిస్తే దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చునని మంచి నీటిని వేడి చేసి చల్లారిన తరువాత తాగాలని వేడి వేడి ఆహారం భుజించాలని, ఆహారం పై మూతలు పెట్టాలని ప్రజలకు సూచించాలని ఆశాకార్యకర్తలకు తెలిపారు .కార్యక్రమంలో వైద్య సిబ్బంది సురేష్ కుమార్, సుచిత్ర, రాజేందర్ బాబు, వెంకటమ్మ,నాగమణి, సుమిత్ర,పద్మావతి,సునిత,విజయ,లిలత ఉన్నారు.

## టీఎస్ఎస్ఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా బేస్త యాదగిరి



**ఖిల్లాఘనపురం,ఆగష్టు2 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జరిగిన టీఎస్ఎస్ఓ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మి నివాస్ టీఎస్ఎస్ఓ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన బేస్తా యాదగిరిని నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసినటువంటి విద్యార్థి నేతగా బేస్త యాదగిరి ని గుర్తించి ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షునిగా నియమించడం జరిగిందని వివరించారు. అనంతరం బేస్తా యాదగిరి మాట్లాడుతూ ఉన్నతమైనటువంటి టీఎస్ఎస్ఓ ఉమ్మడి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మినివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో వారి సమస్యలపై పోరాడుతానని ప్రకటించారు. కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పత్తి,వరి, కంది పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి



**చిన్నచింతకుంట,ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో పత్తి, వరి, కంది పంటలను జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగాఆయన పత్తి పంటలో పెనుబంక, తామర పురుగు ఉధృతిని గమనించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుబంక వలన పిల్ల, పురుగులు మొక్క లేత కొమ్మల నుండి, ఆకులడుగు భాగాల నుండి రసాన్ని పీలుస్తాయని దీనివలన ఆకుడు ముడుచుకుని మొక్క పెరుగుదల కుంటు పడుతుందని ఆయన తెలిపారు. తామర పురుగుల ద్వారా ఈ పురుగులు సన్నగా పసుపు గోధుమ రంగులో ఉంటాయని వీటివల్ల పెద్ద పురుగులు ఆకుల అడుగుల భాగాన చేరి ఆకులను గీకి రసాన్ని పీలుస్తాయని దీనివలన ఆకులు ముడుచుకుని తెలుసుగా మారతాయన్నారు.దీని నివారణకు తొలిదశలో వేపనూనె 5ఎంఎల్ లీటర్ నీటిలోకలిపి వాడాలని ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పిప్రో నిల్ 2 ఎంఎల్ లేదా ఇమిడి క్లోప్రిడ్ 0.25 ఎంఎల్‌ను లీటరు నీటికి కలిపిపిచికారి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి రాజేష్‌ఖన్నా, ఏఈఓలు శ్రీజ, సంతోష్, గ్రామ కోఆర్డినేటర్ రాజిరెడ్డి,రైతులురవిందర్‌రెడ్డి,బోయసత్యన్న పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి కిట్ల బహూకరణ

**భూత్పూర్,ఆగస్టు 2 ప్రభాతవార్త:** ఎండనక, వాననక, అహర్నిశలు శ్రమిస్తున్న మున్సిపల్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు లయన్ నటరాజజ్ మంగళవారం భూత్పూర్ మున్సిపల్ ఆవరణలో ప్రత్యేక కిట్లను బహూకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ సత్తూరు నారాయణగౌడ్, కమిషనర్ నూరుల్ నజీబ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, అజిజ్, జాకీర్, ఎస్సై భాస్కర్‌రెడ్డితో పాటు నాయకులు దళితరత్న బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, మండి ఆటో వెంకటయ్య,వడ్ల బ్రహ్మయ్య,సత్తూరు సురేష్‌గౌడ్ తదిదతరులు పాల్గొన్నారు.



కిట్లు బహూకరిస్తున్న నటరాజ్, చైర్మన్, కమిషనర్

# ఎస్ఐ,కానిస్టేబుల్ పరీక్ష ఏర్పాట్లకు చర్యలు

- హాజరు కానున్న 8,134 మంది అభ్యర్థులు
- అభ్యర్థులకు బయోమెట్రిక్‌తో వేలి ముద్రల సేకరణ
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పి ఆర్.వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి ఆర్. వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్,ఆగస్టు2,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖలో భర్తీ చేయనున్న ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఈ నెల 7, 21 తేదిలలో నిర్వహించే వ్రాత పరీక్షను జిల్లాలో పకడ్బందిగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పి ఆర్. వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం పరిక్ష కేంద్రాల నిర్వహణ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ నెల 7వ తేదీన జరుగనున్న సబ్ ఇన్స్‌పెక్టర్ వ్రాత పరీక్షను జిల్లాలో మొత్తం 15 కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తం 8134 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు.ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా గట్టి పోలీసు నిబంధనలు నడుమ పరీక్ష జరుగుతుందన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయాని హెచ్చరించారు. పరీక్షాకు హాజరయే అభ్యర్థుల గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్ధతిలో వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందుగా చేరుకోవాలని తెలిపారు.పరీక్షకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా హాల్ టికెట్‌లో పొందు పరిచి ఉంటాయని తెలిపారు.ఎటువంటి ఎల్రక్టిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు.మహిళల అభ్యర్థులు గోరింటాకు పెట్టుకోవద్దన్నారు.గోరింటాకు వల్ల వేలి ముద్రలు సక్రమంగా రావని వివరించారు.పరిక్ష విధి విధానాలను ఎగ్జామినేషన్ కో- ఆర్డినేటర్ నాగరాజు వివరించారు.పరీక్ష నిర్వహణ ,అభ్యర్థుల గుర్తింపు,హాల్ టికెట్‌పై అభ్యర్థి పోటో వంటి అంశాలపై పరీక్ష కేంద్రం నిర్వహణాధికారికి పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు,తదితరులు పాల్గోన్నారు.



హాజరైన పరీక్ష కేంద్రాల నిర్వహకులు, అధికారులు



## హరితహారంపై ప్రజలను చైతన్యం చేయాలి: ఎస్పి

**మహబూబ్‌నగర్,ఆగస్టు2,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హరిహారంపై ప్రజలను చైతన్యం చేయాల్సి న భాధ్యత అందరిపై ఉందని జిల్లా ఆర్. వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం జడ్చర్ల పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన చెట్లు నాటే కార్యక్రమంలో ఎస్పి పాల్గొని మొక్కలను నాటారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావు,జాయింట్ కలెక్టర్‌కు గ్రీన్ ఛాలెంజ్ విసిరారు.మొక్కలు నాటే కార్యక్రమం గొప్ప సామాజిక భాగస్వామ్యంలో పాలుపంచుకోవాలని కోరారు. అనంతరం అయన మాట్లాడుతూ. నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా ఎదిగి వాతవరణ సమతుల్యతను కాపాడుతాయని అన్నారు.మొక్కల ద్వారానే భవిషత్తు తరాలకు బంగారు అవకాశం కలిపించినట్లు అవుతుందని అన్నారు.ఇటువంటి విశిష్టమైన కార్యక్రమాలలో పాల్గొనటం మంచి అనుభూతిని ఇస్తుందన్నారు.ప్రతి కుటుంబం పిల్లలతో సహ అందరు మొక్కలు నాటీ పెంచేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ ఏడాదిలో జిల్లా పోలీసుశాఖ అద్వర్యంలో 2500 మొక్కలను నాటినట్లు వెల్లడించారు.జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌లలో హరితహారం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## అంగన్‌వాడీ టీచర్లపై వేదింపులు

- తట్టుకోలేక రాజీనామా చేసిన టీచర్

**మక్తల్,ఆగస్టు2 ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో అంగన్‌వాడిలపై వేదింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. మక్తల్ మండలంలోని 14వ సెంటర్ అంగన్‌వాడి టీచర్ భాగ్యలక్ష్మి జులై 27వ తేదీన తన ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు సిడిపిఒకు లెటర్ ఇచ్చారు. ఆ టీచర్ ఎందుకు రాజీనామా చేస్తున్నారని కనీస వివరణ కూడా తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడిలలో రోజు రోజుకు పని భారంతో పాటు ఒత్తిళ్ల అధికమయ్యాయని కనీస బిల్లులు చేయాలంటే నెలవారి మామూలు ముట్టజెప్పాలని, చాలీ చాలని జీతంతో ఇబ్బందులు పడుతున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీస జీతం రూ.10,500 పెంచడం సంతోషమని అనుకున్నాము. కాని పై అధికారులు నెలనెల వారు పెట్టే ఇబ ్బందులు తట్టుకోలేకపోతున్నామని, కనీస సెలవులు కోరితే ఒక్కరోజు సెలవు,రూ.1000 అధికారికి ముట్టజెప్పాలని విద్యార్థుల హాజరు పట్టికలో విద్యార్థుల హాజరు శాతం తగ్గితే వేయి రూపాయలు ఇవ్వాలని, ఆన్‌లైన్ చేయాలంటే రూ. 1000 నుండ మూడు,నాలుగు వేలు మామూలు రూపంలో ఇవ్వాల్సి న దుస్థితి నెలకొందని అంగన్‌వాడిలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అంగన్‌వాడీ టీచర్ వివరణ:** సిడిపిఒ వేధింపులు తట్టుకోలేక, నెల మామూళ్లు ఇవ్వలేక నా ఉద్యోగానికి రాజీనామా చేశానని, రాజీనామా చేసిన తర్వాత కనీసవ నా వివరణ కూడా అడగలేదని అదేవిధంగా సూపర్‌వైజర్ తన భర్తతో వచ్చిన నా సెంటర్ దగ్గర గొడవ చేసి సాయిన్లు తీసుకువెళ్లడానికి ప్రయత్నించారని అలాంటి వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. మానసిక వేదింపులకు గురి చేస్తున్నారని, మరో మార్గం లేక నేను రాజీనామా చేశానని తెలిపారు.విషయాలు బయటికి చెబితే వారికి మెమోలు ఇస్తున్నారని అంగన్‌వాడి టీచర్ భాగ్యలక్ష్మి తెలిపింది.

**సిడిపిఓ వివరణ:** అంగన్‌వాడి టీచర్ ఆరోగ్ యం పరిస్థితి సరిగా లేదని, సమస్యలు ఉన్నాయని అందుకే ఉద్యోగానికి రాజీనామా చేయడం జరిగిందని, వ్యక్తిగత కారణాలు ఏమి లేదని సిడిపిఓ వివరణ ఇచ్చారు.

## గుర్తు తెలియని యాచకుడు మృతి

**వెల్దండ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర చౌరస్తా వద్ద హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన గుర్తు తెలియని యాచకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల నుంచి కొట్ర తాండ చౌరస్తాలో యాచిస్తూ ఉండేవాడని, ఎమైన వివరాలు అడిగితే చెప్పకపోయేవాడన్నారు. రోడ్డు ప్రక్కన పడి ఉండటంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమివ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని పేర్కొన్నారు. మృతదేహన్ని పంచానామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారని, మృతి చెందిన యాచకుడి వయస్సు దాదాపు 50 నుంచి 60 సంవత్సరాల లోపు ఉంటుందని, సమాచారం తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలన్నారు.

## తెలంగాణ జాగృతి, టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వైద్యురాలు రమ్య సౌజన్య జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రమ్య సౌజన్య జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించి శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి పీఆర్ఓ ఎండీ.ఆరిఫ్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు, జాగృతి విద్యార్థి విభాగం నాయకులు రాజేష్, సురేష్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

## న్యాయవాది హత్యపై నిరసన

**మహబూబ్‌నగర్,ఆగస్టు2,ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో న్యాయవాది మల్లారెడ్డి హత్యను నిరసిస్తు మహబూబ్‌నగర్ పట్టణంలో జిల్లా బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో న్యాయవాదులు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కోర్టు నుంచి తెలంగాణ చౌరస్తా వరకు న్యాయవాదిని హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలని,న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కలిపించాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యాయవాదులు కోర్టులోవిధులనుబహిష్కరించారు. ఈ కార్యక్రమంలోబార్అసోసియేషన్అధ్యక్షులుఅనంతరెడ్డి న్యాయవాదులు పాల్గోన్నారు




## తెలంగాణ ప్రభుత్వం గురుకులాలకు పెద్దపీట

**కల్వకుర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గురుకులాలకు పెద్ధపీట వేస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ వసతి గృహంలో మంగళవారం విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, టవల్స్, బెడ్‌షిట్స్‌ను అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని, ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వార్డెన్ రాములు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, సింగిల్‌విండో చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రామునాయక్, కౌన్సిలర్ బాలునాయక్, గోపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, టవల్స్‌ను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## కుర్ర రాజన్నను బేషరుతుగా విడుదల చేయాలి

- పియుఎస్ఐ పార్టీ జిల్లా కార్యదర్శి నక్క రాములు రాములు యాదవ్



**వనపర్తి టౌన్,ఆగష్టు 2 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో అక్రమంగా అరెస్టు చేసినా పిఐఎంఎల్ జనశక్తి రాష్ట్ర నాయకులు రాజన్నను వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని సిపియుఎస్ఐ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి నక్క రాములు యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణఏర్పడితే అక్రమ అరెస్టులు బూటకపు ఎంకౌంటర్లు ఉండవని ప్రజలను మభ్యపెట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వం గత సీమాంధ్ర ప్రభుత్వాన్ని మైమరపించే విధంగా చేస్తున్నారని ఆయన అన్నారు.నడవలేని స్థితిలో ఆరోగ్యంగా ఉన్న రాజన్నను అరెస్టు చేయడం సిగ్గుచేటు అని ఆయన మండిపడ్డారు. కుర్ర రాజన్నను విడుదల చేయాలని ఆగష్టు 1 ఉదయం 8 గంటల 30 నిమిషాలకు సిపిఐ ఎంఎల్ జనశక్తి పార్టీ కుర్ర రాజన్నను అక్రమ అరెస్టు బోధనా ఆరోగ్య బోధన పరిస్థితులు బాగా లేనందున తక్షణమే ఆయన ను విడుదల చేయాలని ఆయన అన్నారు. కుర్ర రాజన్నకు ఎలాంటి హాని జరిగిన తెలంగాణ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## ఘనంగా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి

**లింగాల,ఆగష్టు 2 ప్రభాతవార్త:** జాతీయ స్పూర్తిని నిలిపే జాతీయ పతాకాన్ని అందించిన మహనీయుడు పింగళి వెంకయ్య జీవితం ఆదర్శనీయమని ప్రధానోపాధ్యాయురాలు నస్రీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దత్తారం ప్రాథమిక పాఠశాలలో భారత దేశ జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమర యోధుడు పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగధనుల వీరభరితము త్రివర్ణ పతాక చరితమని అన్నారు. భారత సా ్వతంత్ర ఉద్యమంలో జాతిని ఏకంచేసి స్వాతంత్ర ఉద్యమంలో జాతిని ఏకం చేసి స్వాతంత్ర్యం సిద్ధించడానికి ప్రేరణగా నిలిచిన జాతీయ పతాకం ఔన్నత్యాన్ని, విశిష్టతను వివరించారు.జాతీయ పతాక రూప కల్పనలో స్వాతంత్ర ఉద్యమంలో పింగళి వెంకయ్య చేసిన కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా పింగళి వెంకయ్య వేషధారణలో 1వతరగతి విద్యార్థిమోహన్‌అందరిని ఆకట్టుకున్నాడు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జంగమ్మ,అంగన్‌వాడి టీచర్‌కళమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు అనిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.



పింగళి వెంకయ్య జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

## షీటీం బాలల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

**శ్రీరంగాపురం,ఆగష్టు 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1098, 181, 100 షీటీం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చైల్డ్ లేబర్ 1098 బాలల పరిరక్షణ సమితి శ్రీ సంక్షేమ శాఖసమన్వయంతో పని చేస్తూ బాల్య వివాహాలు, అనాధ పిల్లలు, పిల్లలు తప్పిపోయిన, ఇంటి నుండి పారిపోయిన పిల్లల భిక్షాటన చేయు పిల్లలపై విద్యార్థులకు అలాగే షీటీం సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు . ఆపదలో ఉన్న 18 సంవత్సరాల లోపు పిల్లల కొరకు ఈ బాలల సహాయాన్ని 24 గంటలు పని చేస్తుందని, అనాధ బాలలు, నిస్సాహాయ స్థితిలో ఉన్న పిల్లలకు వైద్య సహాయం, ప్రభుత్వ స్వచ్ఛంద సేవా సంస్థల సహాయ సహకారంతో తాత్కాలిక వసతి చట్టపరమైన సహాయం అందజేయగలరని కావున ఆపదలో ఉన్న పిల్లలు ఎటువంటి స్థితిలో ఉన్న పిల్లలను చూసిన ఇతరులు అయిన 1098 నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కురుమయ్య, ఎంపీపీ గాయిత్రి పృధ్వీరాజ్, ఎస్ఐ కేటి మల్లేష్, కానిస్టేబుల్ జె.మధు, షీటీం ఎస్ఐ స్వాతి, కానిస్టేబుల్ శ్రీనివాస్, కృష్ణయ్య, రమేష్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ బాలీశ్వరమ్మ, చైల్డ్ లేబర్ కౌన్సిలర్ శైలజ, చైల్డ్‌టీం శివశంకర్, జె.అశోక్ కుమార్, అనిల్ కుమార్, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కే.టీ మల్లేష్

## బైక్‌ను దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**లింగాల,ఆగష్టు 2 ప్రభాతవార్త:** రాత్రి ఇంటిముందు నిలిపి ఉంచిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన సంఘటన లింగాల మండల కేంద్రంలోని బంజారా కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎర్రపెంట గ్రామానికి చెందిన చెంచు గిరిజనుడు తిరుపతి అనే వ్యక్తి లింగాలలో అద్దె గృహంలో నివాసముంటున్నాడు. ఎప్పటి మాదిరిగానే సోమవారం రాత్రి ఇంటిముందు రోడ్డు పక్కన ప్లైన్ కంపెనీకి చెందిన బైక్ నంబర్ టిఎస్ 30 ఎఫ్ 4428 నంబర్ గల ద్విచక్ర మోటార్ వాహనాన్ని నిలిపి ఉంచాడు. సోమవారం అర్థరాత్రి బయట నిలిపి ఉంచిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేయగా మంటలు వస్తున్నాయని చుట్టు పక్కల వారు చెప్పడంతో మంటలను ఆర్పినట్లు తెలిపారు. ఈ ఘటనలో బైక్ పూర్తిగా కాలిపోయిందని వాపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు.



దగ్ధమైన బైక్

## నేడు పెబ్బేరులో మంత్రి చేతుల మీదుగా శ్రీసరోజిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవం




**వనపర్తి ప్రతినిధి,ఆగష్టు 2 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో వైద్య రంగంలో అత్యాధునిక సదుపాయాలు అన్ని హంగులతో ఏర్పాటు చేసిన శ్రీసరోజిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించనున్నారు. పెబ్బేరు పట్టణ పరిధిలోని కిష్టారెడ్డి పేట వేణు గోపాల స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేయబోయే ఈ ఆసుపత్రిని అన్ని హంగులతో అత్యాధునిక వసతులతో ఆసుపత్రిని ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజింగ్‌డైరెక్టర్ డా.ఇ.రంగారెడ్డి తెలిపారు. నిపుణులైన డాక్టర్లతో అన్ని రకాలసేవలతో ఆస్పుతి సేవలను ప్రారంభిస్తున్నామని వెంట్రిలేటర్, ఐసీయు సౌకర్యంతో పాటు ఆర్తో, న్యూరో సర్జికల్, పీడీయాట్రిక్స్, మెటర్నరీ,అడ్వాన్ ఫిజియోథెరపీ సేవలతో పాటు 24 గంటలు డాక్టర్లు అందుబాటులోఉంటారని వారు పేర్కొన్నారు. అన్ని వసతులతో కూడిన అంబులెన్సు తో పాటు గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక ప్రసవ గదులు ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు . అన్ని రకాల అత్యవసర వైద్య సేవల కోసం 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి తెలిపారు . అలాగే షుగర్ వ్యాధి నిపుణురాలు హిమశ్రీ, సిటీ స్కాన్, అల్ట్రా సౌండ్ ఎన్ఐసియు, పిఐసియు ఫిజియోథెరపి సేవలు శ్రీసరోజిని ఆసుపత్రిలో అందిచనున్నట్లు ఆయన పేర్కొన్నారు

## వీఆర్ఎల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



వీఆర్ఎలకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

**కల్వకుర్తి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** వీఆర్ఎల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచ్‌ల సంఘం నాయకులు పాండుగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి.ఆంజనేయులు, రిటైర్డు ఆర్డీ గోవర్ధన్‌రెడ్డి, సీపీఎం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు పేర్కొన్నారు.కల్వకుర్తి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో రీలే నిరాహార దీక్షలకు పలు సంఘాలనాయకులు వేర్వురగా మద్ధతుగా పలికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఎలురెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో క్రింది స్థాయి ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు.అత్యంత తక్కువ జీతంతోనే కొన్నేళ్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. వీఆర్ఎలు గౌరవంగా బ్రతకాలని,వారికి కూడాపేస్కేల్ ఇస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించిందని గుర్తు చేశారు. ముందు ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్ఎల సంఘం నాయకులు రాజు, నాగరాజు, లక్ష్మయ్య, వెంకటమ్మ, సాయమ్మ, రమేష్, మల్లేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## మొహరం పీర్లకు విగ్రహం వితరణ



**కొత్తకోట,ఆగష్టు 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసే పీర్ల విగ్రహానికి గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బ్రదర్స్ వితరణ చేశారు . మొహరం పండుగ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసే పీర్లకు అలంకరించే దాదాపు 40వేల విలువగల విగ్రహం కొత్తకోటలోని స్వర్ణకారుడు బాలబ్రంహ్మేంద్రచారి అనే వ్యక్తితో ప్రత్యేకంగా తయారు చేయించి గ్రామంలో మొహరం పండుగకు వితరణ అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు .

## వీఆర్ఏల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు



వీఆర్ఏల సమ్మెలో మాట్లాడుతున్న చింతపల్లి జగదీశ్వర్ రావు

**పాన్‌గల్,ఆగష్టు 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నారు నిరవధిక సమ్మెకు మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్ రావు మద్దతు ప్రకటించారు . ఈ సందర్భంగా ఆయన సమ్మె పాల్గొని మాట్లాడారు వీఆర్ఏల సమస్యలు పరిష్కారం కావాలంటే రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల గారడితో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు . వీఆర్ఏ లు ఒక్కరే కాకుండా ఇతరప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వీఆర్ఏల సంఘం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగించాలనిఆయన సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,సంఘంఅధ్యక్షుడు సురేష్, మండల గ్రామాల వీఆర్ఏలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**దేవరకద్ర రూరల్,ఆగస్టు2 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మండలంలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ వేడుకలను సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులపుట్టకు ఆనవాయితీ ప్రకారం ఆయా గ్రామాలలో పాము పుట్టలకు పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన వధూవరులు వచ్చి పాము పుట్టలకు పాలు పోయడం ఆకర్షణంగా నిలిచింది. ఈ సందర్భంగా గోపన్‌పల్లి,కౌకుంట్లలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హలో బీసీ - చలో డిల్లీ వాల్ పోస్టర్ విడుదల

**మహబూబ్‌నగర్,ఆగస్టు2,ప్రభాతవార్త:** ఈ నెల 7,8,9 తేదీలలో హలో బీసీ - చలో డిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకులు సిర్ర వంశీ తెలిపారు.మంగళవారం పట్టణంలోని టీఎన్జీఓ భవనంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్ అద్వర్యంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.దేశ వ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులాల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు.అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై వత్తిడి పెంచి పార్లమెంటులో చర్చ జరిగేలా ఓబీసీ పార్లమెంటు సభ్యులు స్పందించాలని కోరారు.తక్షణమే ఓబీసీలకు కేంద్ర మంత్రిత్వశాఖ ఏరాపటు చేయాలని అన్నారు .అందులో భాగంగా ఈ నెల 7న తల్కటోరస్టేడియంలో అచల భారత జాతీయ ఓబీసీ మహసభ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జి.కృష్ణయ్య,భరత్,శ్రీనివాసులు,సంతోష్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

